అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి

2

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -353 బుధవారం 6 మే 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disitrcts

## సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 37కు పెంపు

**దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు**

**రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు**

**చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు**

**మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు**

**సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు**

**ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు**

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**



**న్యూఢిల్లీమే 5 (జర్నలిస్ట్ వార్త):**
:దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం**మిగతా 2లో...**

## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు



**కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు**

**వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**

**హనుమకొండమే 5 (జర్నలిస్ట్ వార్త):**
బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు.
సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు**మిగతా 2లో...**

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

**పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా**

**ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే**

**ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు**

**నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే**

**ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి**



**రాజన్నసిరిసిల్ల, మే 5 (జర్నలిస్ట్ వార్త):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామాంలోని పంతులుగారి తోటలో బయోస్టాట్రమ్**మిగతా 2లో...**




## ఆకివీడు రామాలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**: పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు!**

**గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉందన్న హైకోర్టు**

**రికార్డులను పరిశీలించిన తర్వాతే ఆలయ నిర్మాణానికి అధికారులు అనుమతినిచ్చారని వెల్లడి**

**అమరావతి మే 5 (జర్నలిస్ట్ వార్త):**
పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ నిర్మాణంపై దాఖలైన అభ్యంతరాలను హైకోర్టు తోసిపుచ్చింది. ఆలయ నిర్మాణానికి అధికారులు ఇచ్చిన అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం... ఆలయానికి సంబంధించిన చారిత్రక ఆధారాలను సమర్థించింది.గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉన్నట్లు రికార్డులు**మిగతా 2లో...**

## శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక



**ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ**

**మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె**

**పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ**

2లో.

## రాజీనామా చేయను



**కుట్ర వల్లే ఓడిపోయాం**

**:టీఎంసీ అధినేత మమతా బెనర్జీ**

## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

**రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం**

**నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం**

**ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్**



**జనగామమే 5 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు.**మిగతా 4లో...**

## గనులతో ఉపాధి

**రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడి, 1.52 లక్షల ఉద్యోగాలు**

**సమీక్షలో సిఎం చంద్రబాబు**

**అమరావతిమే 5 (జర్నలిస్ట్ వార్త):**
ఇనుప ఖనిజ నిల్వలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని.. ఆదాయం, ఉపాధి అవకాశాలు లభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. గనుల శాఖపై క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సమీక్షను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 1,938 మిలియన్ టన్నుల వరకు ఐరన్ ఓర్ నిల్వలు కలిగి ఉండటంతో అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుండగా, రాయలసీమలో జేఎస్‌డబ్ల్యు **మిగతా 2లో...**



# రాజ్యాంగంతోనే సామాజిక రుగ్మతలకు చెక్!

**మంద కృష్ణ మాదిగ నేటి అంబేద్కర్ .**
**దళిత రత్నా అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ.**
**ఎం.ఎల్.ఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల అనిల్ కుమార్ భేటీ**



**ములుగు/ మే 5(జర్నలిస్ట్ వార్త):** సమాజంలో ఎదురవుతున్న వివిధ సామాజిక సమస్యలకు, అన్యాయాలకు భారత రాజ్యాంగం కల్పించిన చట్టాల ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎం.ఎల్.ఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల అనిల్ కుమార్ మాదిగ పేర్కొన్నారు. బుధవారం ములుగు జిల్లా కోర్టు ఆవరణలో దళిత రత్న అవార్డు గ్రహీత, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తాజా పరిస్థితులు, సామాజిక అంశాలపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వివాహేతర సంబంధాల వల్ల విచ్ఛిన్నమవుతున్న కుటుంబాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు సరైన కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా కుటుంబ వ్యవస్థను గాడిలో పెట్టవచ్చని అభిప్రాయపడ్డారు. నేటికీ అక్కడక్కడా కొనసాగుతున్న అంటరానితనం వంటి సామాజిక వివక్షను రూపుమాపడానికి చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సమస్యకు సమాధానం రాజ్యాంగంలో ఉంది. కోర్టులు, న్యాయవాదుల ద్వారానే సామాన్యులకు న్యాయం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని చట్టాల పట్ల ప్రతి పౌరుడు ప్రాథమిక అవగాహన కలిగి ఉండేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను నేటి అంబేద్కర్ గా అనిల్ కుమార్ అభివర్ణించారు. ఎక్కడ అన్యాయం జరిగినా అండగా నిలిచే వ్యక్తి ఆయనని కొనియాడారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే భవిష్యత్తు ఉద్యమాలకు, ఆయన తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని పునరుద్ఘాటించారు. గత మూడు దశాబ్దాలుగా మాదిగల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారి వెంట మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు బిర్రు కరుణాకర్ మాదిగ,



అంబేద్కర్ సంఘం జిల్లా కో-కన్వీనర్ జంగిలి భాస్కర్ మాదిగ, ఎం.ఈ.ఎఫ్ మెడికల్ విభాగం రాష్ట్ర నాయకులు చెన్న రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదిగ ఉపకులాల ఐక్యతను చాటాలని ఈ సందర్భంగా నాయకులు తీర్మానించారు.

# గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- బ్యాంకు మేనేజర్ భూక్యా హుస్సేన్.**

**రాయపర్తి/మే 5(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాలు కలిగిన వినియోగదారులు వెంటనే కేవైసీ, రి-కేవైసీ చేయించుకోని, బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ భూక్యా హుస్సేన్ నాయక్ అన్నారు. మంగళవారం అయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు కేవైసీ, రి-కేవైసీ చేయించుకొలేనిపక్షంలో ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ఖాతాలు లాక్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.
కేవైసీ, రి-కేవైసీ పేరుతో బ్యాంకు నుండి ఎవరూ ఫోన్ చేయరని, ఓటీపీ అడగరని మేనేజర్ హుస్సేన్ నాయక్ స్పష్టం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి కేవైసీ అప్‌డేట్ చేస్తామని, ఓటీపీ చెప్పమని అడిగితే అస్సలు షేర్ చేయవద్దు. ఓటీపీ షేర్ చేస్తే మీ ఖాతాలోని సొమ్ము మొత్తం సైబర్ నేరగాళ్లు కాజేస్తారు. అలాంటి మోసాలకు గురికావద్దని కేవైసీ కోసం నేరుగా బ్యాంకు శాఖకు మాత్రమే రావాలి అని తెలిపారు. క్రాప్ లోన్లు తీసుకున్న రైతులు సంవత్సరంలోపు వడ్డీతో సహా అసలు చెల్లించి రుణాన్ని రెన్యువల్ చేసుకుంటే, కేంద్ర



ప్రభుత్వం ఇచ్చే 3% వడ్డీ రాయితీ వర్తిస్తుంది. అంటే రైతులు కేవలం 4% వడ్డీకే పంట రుణం పొందవచ్చు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
తెలంగాణ గ్రామీణ బ్యాంకు గ్రామీణ ప్రజలకు, రైతులకు, చిన్న వ్యాపారులకు అతి తక్కువ వడ్డీకే అన్ని రకాల రుణాలు అందిస్తోందని, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, వంటి డిజిటల్ ఆధునిక సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా బ్యాంకు శాఖను సంప్రదించాలని, బయటి వ్యక్తులను నమ్మి మోసపోవద్దని మేనేజర్ భూక్యా హుస్సేన్ నాయక్ ఖాతాదారులను కోరారు.

# కార్మిక హక్కుల మహోన్నత ప్రదాత మార్క్స్

**పెట్టుబడిదారీ వ్యవస్థకు మార్క్సిజమే ప్రత్యామ్నాయం: తోట బిక్షపతి**





**హనుమకొండ/గుండ్లసింగారం, మే 5 (జర్నలిస్టు వార్త):** శ్రమ దోపిడీని ప్రపంచానికి బహిర్గతం చేసి కార్మిక వర్గానికి దిశానిర్దేశం చేసిన మహానుభావుడు కారల్ మార్క్స్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పేర్కొన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు మార్క్సిజమే ప్రత్యామ్నాయమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం గుండ్లసింగారంలోని సిపిఐ కార్యాలయంలో మార్క్స్ 208వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా తోట బిక్షపతి మాట్లాడుతూ 1818మే 5న జర్మనీలో జన్మించిన మార్క్స్, 1883లో మరణించే వరకు ప్రపంచ కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడిన మహామేధావి అని తెలిపారు. “పెట్టుబడి” గ్రంథం ద్వారా వేతన బానిసత్వాన్ని విశ్లేషించి, శ్రమ దోపిడీ స్వరూపాన్ని బయటపెట్టిన గొప్ప తత్వవేత్తగా కొనియాడారు. గతి తార్కిక, శాస్త్రీయ విధానంతో సమాజాన్ని విశ్లేషించి అంతర్గత వైరుధ్యాలను వెలికితీసిన మార్క్స్, “ప్రపంచ కార్మికులారా ఏకంకండి” అనే నినాదంతో శ్రామిక వర్గాన్ని ఐక్యం చేశారని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, నిరుద్యోగ నిర్మూలనకు మార్క్సిజమే మార్గమని స్పష్టం చేశారు. దోపిడీ రహిత సమాజ నిర్మాణమే మార్క్స్ ఆశయమని, దాని సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎన్.ఎ. స్టాలిన్, సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, మామునూరి దామోదర్, గుడికందుల శివ, పూజారి నరేందర్, బైసా మౌనిక, నలువాల సంధ్య, కేతపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జయంతి సందర్భంగా అన్నదానం

**శ్రీపాద బుచ్చి నరసింహారావు స్మరణలో సేవా కార్యక్రమం**

**మధిర/, మే 5 (జర్నలిస్ట్ వార్త):**
మధిర పట్టణానికి చెందిన లక్ష్మీ గోల్డ్ వర్క్స్ అధినేత శ్రీపాద బుచ్చి నరసింహారావు జయంతి సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఆత్కూరు రింగ్ రోడ్‌లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ధర్మపత్ని శ్రీపాద చిట్టెమ్మ, కుమారుడు లక్ష్మణరావుపావని దంపతులు, కుటుంబ సభ్యులు గ్రీష్మిత, అతుల్య తదితరులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పేదలకు అన్నదానం చేశారు.
“తండ్రి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉంది” అని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# మోడీ బహిరంగ సభ కు భారీగా తరలి రావాలి



**రాయపర్తి/మే 5(జర్నలిస్ట్ వార్త):** ఈ నెల 10 న రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి విచేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగసభకు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆద్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి గా తెలంగాణ కు విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ శ్రేణులు అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి స్వాగతం పలకబోతున్నారని తెలిపారు. నిన్న ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజల్లో మరింత నమ్మకం విశ్వాసం పెరిగింది అని, యువతలో నరేంద్ర మోడీ పట్ల విపరీతమైన క్రేజ్ వచ్చింది అని తెలిపారు. ప్రధాని రాక సందర్భంగా ఈనెల పదోతేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగిందని సుమారు ఐదు లక్షల మంది పాల్గొంటున్న ఈ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు, గట్టికల్లు ఉప సర్పంచ్ చీర నాగరాజు బీజేవైఎం జిల్లా నాయకులు పెండ్యాల గణేష్, యువ మోర్చ మండల అధ్యక్షులు మంచాల సుమన్,జక్కుల సందీప్, బండారి దినేష్ రాకేష్ శివ నేత్ర తదితరులు పాల్గొన్నారు

# దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి/మే 5(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని పాన్య నాయక్ తండ గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో మంగళవారం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి బావాన్ని పెంపొందించుకోవాలని, దైవరాధనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దుర్గమ్మ తల్లి ఆసిస్సులతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. సంప్రదాయలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, సర్పంచ్ నేతావత్ హిరానికిషన్ నాయక్, ఉల్లెంగుల యాదగిరి, మునావత్ శ్రీనుతదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర నేతలకు ఘన సన్మానం

**టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులకు శుభాకాంక్షలు**



**ఖమ్మం,/ మే 5 (జర్నలిస్ట్ వార్త):**
టీడీపీ తెలంగాణ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులుగా ఎన్నికైన అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులను ఖమ్మం జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో జిల్లా పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కట్టుబడి నిబద్ధతతో పనిచేసినందుకు నాయకత్వం వీరిని గుర్తించి పదవులు అప్పగించిందని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ముందుకు సాగుతూ జిల్లా నాయకులకు మార్గనిర్దేశం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, కాపా కృష్ణమోహన్, చెరుకూరి చలపతి, సామ భూపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్, గడిపూడి వెంకటేశ్వరరావు, నల్లమోతు సత్యనారాయణ, అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పాలకవర్గానికే బాధ్యతలు

**సహకార సంఘం పాత విధానంలోనే కొనసాగింపు**



**ఎల్కతుర్తి, /మే 5 (జర్నలిస్ట్ వార్త):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సహకార సంఘంలో పాత పాలకవర్గానికే తిరిగి బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదు నెలల క్రితం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు పదవీవిరమణ చేసిన విషయం తెలిసిందే. తదుపరి నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో, కోర్టు తీర్పును అనుసరించి ప్రభుత్వం పాత విధానాన్నే కొనసాగిస్తూ గత పాలకవర్గానికే బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కోర్టు తీర్పును అందరూ గౌరవించాలని, గతంలో ఉన్న పాలకవర్గమే యథావిధిగా కొనసాగుతుందని తెలిపా

# అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దు

**-ఆయుష్ డాక్టర్ గజవెల్లి ఉషారాణి.**



**రాయపర్తి/మే 5(జర్నలిస్ట్ వార్త):** వేసవి కాలం దృష్ట్యా ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని ఆయుష్ మండల అధికారి డాక్టర్ గజవెల్లి ఉషారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణంలో 9 వ వార్డు సభ్యులు గారే కళ్యాణివిష్ణు ఆధ్వర్యంలో ప్రయాణికులకు ఏర్పాటు చేసిన అంబలి, మజ్జిగ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ ప్రజలు మధ్యాహం వేలల్లో బయటకు రావొద్దని అన్నారు. వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు మజ్జిగ, కొబ్బరి నీళ్లను సేవించాలని అన్నారు. వడదెబ్బ తగిలిన వెంటనే అట్టి వారిని చల్లని ప్రదేశాలకు తరలించి చల్లని మంచి నీటిని త్రాగించాలని అన్నారు. ప్రతి ఒక్కరు కాటన్ వదులు దుస్తువులను మాత్రమే ధరించాలని అన్నారు. అనంతరం మజ్జిగ పంపిణి చేసిన వార్డు సభ్యులు కళ్యాణివిష్ణు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శ్రీలక్ష్మి,గ్రామస్తులు జెరిపోతుల యాకయ్య, సధిరపు వెంకటేష్, గారే సందీప్, సధిరపు మహేందర్,గారే సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ సొసైటీ చైర్మన్‌గా వీరమోహన్ రెడ్డి బాధ్యతలు

**కోర్టు తీర్పుతో పునర్నియామకం భారీ ర్యాలీ**





**తల్లాడ/, మే 5 (జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ సొసైటీ చైర్మన్‌గా రెడ్డెం వీరమోహన్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో ఆయన తిరిగి పదవిని చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సొసైటీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, సర్పంచ్ కన్నీటి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య అనుచరులు, స్థానిక నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**స్థానిక సమస్యలపై వినతి పరిష్కారానికి హామీ**

**ఖమ్మం,/ మే 5 (జర్నలిస్ట్ వార్త):**



జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మానికి విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావును తల్లాడ మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్, 7వ వార్డు సభ్యురాలు పెరిక స్వర్ణలత ఎంపీని కలిసి రైతాంగం మరియు స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలపై స్పందించిన ఎంపీ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల వార్డు సభ్యురాలిగా విజయం సాధించిన స్వర్ణలత, కిరణ్ దంపతులను ఎంపీ శాలువాలతో సత్కరించి అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో టీడీపీకి అధికారం ఖాయం: శ్రీనివాసరావు

**తల్లాడ,/ మే 5 (జర్నలిస్ట్ వార్త):**





తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కేరళ, బెంగాల్, తమిళనాడు ఎన్నికల ఫలితాలు ప్రజలు మార్పు కోరుకుంటున్నారనే విషయాన్ని స్పష్టంగా చూపుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా తమిళనాడులో అధికార, ప్రతిపక్ష పార్టీలను తిరస్కరించి కొత్త నాయకత్వాన్ని ఆదరించడం ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. తెలంగాణలో గత పన్నెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ఆశలు నెరవేర్చడంలో విఫలమయ్యాయని, వాటిని ఎదుర్కొనే విషయంలో బీజేపీ కూడా సమర్థంగా వ్యవహరించలేకపోయిందని విమర్శించారు. చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో టీడీపీ క్లీన్ ఇమేజ్, పరిపాలనా అనుభవంతో ప్రజల మద్దతు పొందుతుందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

# నల్ల స్వామికి 'శ్రమ శక్తి' అవార్డు

**మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘన సత్కారం**

**కార్మిక సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తా: నల్ల స్వామి**





**ధర్మసాగర్ /హన్మకొండ బ్యూరో మే 5 (జర్నలిస్ట్ వార్త):**
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసే 'శ్రమ శక్తి' అవార్డు లభించింది. మేడే సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేశారు.
అనంతరం హన్మకొండ జిల్లాలో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నివాసంలో నల్ల స్వామిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా నల్ల స్వామి మాట్లాడుతూ తన ప్రయాణం 2003లో గ్రామ శాఖ అధ్యక్షుడిగా ప్రారంభమైందని గుర్తుచేశారు. అనంతరం 2005లో ధర్మసాగర్ మండల అధ్యక్షుడిగా, 2007లో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సంఘాలను బలోపేతం చేసినట్లు తెలిపారు. 2007 నుంచి 2013 వరకు జిల్లా స్థాయిలో సేవలు అందించానని, ఆపై రాష్ట్ర కమిటీ తన పనితీరును గుర్తించి ఖమ్మం జిల్లా ఇంచార్జిగా నియమించిందన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని మండలాల్లో కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేసిన అనంతరం 2020లో రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియామకం పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. ప్రభుత్వం తన సేవలను గుర్తించి 'శ్రమ శక్తి' అవార్డు అందించడం ఆనందంగా ఉందని, ఇది వ్యక్తిగత గౌరవమే కాకుండా కార్మికులందరికీ లభించిన గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. కార్మికుల సంక్షేమమే తన లక్ష్యమని, వారికి అందాల్సిన హక్కులు, సంక్షేమ పథకాల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అవసరమైతే పోరాటాలకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నరపు మహేందర్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఎడ్ల బుగులయ్య, ధర్మసాగర్ మండల కార్యదర్శి బొల్లేపాక వెంకటస్వామి, తాటికాయల గ్రామ నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు

**రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి: ఎమ్మెల్యే రాగమయి దయానంద్**





**సత్తుపల్లి,/ మే 5 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక"లో భాగంగా సత్తుపల్లిలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి ఉద్యాన పంటల సాగుపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పామ్ ఆయిల్ పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి నిర్వహణ, ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. సేంద్రీయ ఎరువుల వినియోగం, అంతర పంటల సాగుపై రైతులకు సూచనలు ఇచ్చారు.
అనంతరం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారం తగ్గిపోవడంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కిడ్నీ, లివర్, క్యాన్సర్ వంటి వ్యాధులకు రసాయన పంటలు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల రైతులు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించి, పూర్వీకుల పద్ధతులను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులు, ఏఓలు, ఏఈఓలు, ఆయిల్ ఫెడ్ ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి.

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు.**



**బయ్యారం/,మే 5.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు సమాజంలో ప్రజల ఐక్యతను దెబ్బతీస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యులైన దుండగులను వెంటనే గుర్తించి,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తుమ్మల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

మొదటిపేజీ తరువాయి



పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ. 22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

జర్నలిస్ట్ వార్త

బుధవారం 6 మే 2026

# వీరనారాయణపూర్ అభివృద్ధే లక్ష్యం

## మౌలిక వసతుల కల్పనకు చర్యలు: సర్పంచ్ శ్రీధర్‌రావు





**ఎల్కతుర్తి,/ మే 5 (జర్నలిస్ట్ వార్త):**
వీరనారాయణపూర్ గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమని సర్పంచ్ పుల్లూరి శ్రీధర్‌రావు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముందుంటానని పేర్కొన్నారు.వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామంలోని రెండు బోర్లను మరమ్మతు చేసి ప్రజలకు నీటి సరఫరా కల్పించినట్లు చెప్పారు. భవిష్యత్తులో విశాలమైన రహదారులు, చెత్త నిర్వహణలో తడిపొడి చెత్త వేరు చేసే విధానం అమలు చేస్తున్నామని వివరించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో గ్రామ అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద సీసీ రోడ్లు, 97 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి సుమారు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని, అందులో 42 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు.గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం గతంలో ప్రారంభమై పెండింగ్‌లో ఉండటంతో కార్యాలయం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దానిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ప్రస్తుతం గ్రామంలో తాగునీటి కొరత లేదని, పాత పైపులైన్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. అలాగే మురుగు కాలువల శుభ్రత, చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు పెంపొందేలా కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నామని సర్పంచ్ శ్రీధర్‌రావు తెలిపారు.

# శీలం అనిల్ దంపతులకు ఘన సన్మానం

## దేవాదాయ కమిటీ హర్షం వ్యక్తం




**ఎల్కతుర్తి, /మే 5 (జర్నలిస్ట్ వార్త):**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో తిరుగువారం సందర్భంగా హిందూ దేవాలయ పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్ దంపతులను గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న శీలం అనిల్ కుమార్ సేవలను కొనియాడారు. ఇటీవల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడంలో ఆయన పాత్ర విశేషమని ప్రశంసించారు.
శీలం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తిరుగువారం సందర్భంగా సన్మానం చేసిన గౌడ సంఘం పెద్దలు, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గోడిశాల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రాజేష్ గౌడ్, కార్మిక సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి అండగా ప్రభుత్వం

## శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత



**నర్సంపేట,/ మే 5 (జర్నలిస్ట్ వార్త):**నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఇటీవల జరిగిన ఆర్టీసీ సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.మంగళవారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఆర్డీవో ఉమారాణి ఆధ్వర్యంలో సంబంధిత చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఎల్లప్పుడూ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. అలాగే శంకర్ గౌడ్ కుమారుడు హేమంత్‌కు ఉద్యోగం కల్పించేందుకు ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఆర్టీసీ ఎండీతో చర్చించి, ప్రభుత్వానికి లేఖ పంపినట్లు పేర్కొన్నారు. త్వరలోనే హేమంత్‌కు కార్పొరేషన్‌లో ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సరికొత్త కోర్సుల సందడి-ఉపాధికి పెద్దపీట

## నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ప్రారంభం

**నర్సంపేట,/ మే 5 (జర్నలిస్ట్ వార్త):**
ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని కోర్సులను ఎంపిక చేసుకోవడం అత్యవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యా మండలి మార్గదర్శకాల మేరకు కళాశాలలో పలు సరికొత్త జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.తెలంగాణ “విజన్ 2047” లక్ష్యాలకు అనుగుణంగా యువతను నైపుణ్యాలతో తీర్చిదిద్దే దిశగా ఈ కోర్సులు ఉపయోగపడతాయని చెప్పారు. ఇప్పటికే ఉన్న బీఎస్సీ, బీకాం, బీఏ కోర్సులతో పాటు ఈ విద్యా సంవత్సరంలో బీఎస్సీ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, బీకాం బ్యాంకింగ్-ఇన్సూరెన్స్-ఫైనాన్స్ సర్వీసెస్ కోర్సులు



ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.
హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సు ద్వారా హాస్పిటల్ మేనేజ్‌మెంట్, హెల్త్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, హాస్పిటల్ అకౌంట్స్, హెల్త్ కౌన్సెలింగ్ వంటి అంశాల్లో ప్రాయోగిక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఇందుకోసం పలు హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలతో ఒప్పందాలు కుదుర్చుకుని ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కోర్సులో 60 సీట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.
ఆరోగ్య రంగంలో పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈ కోర్సుకు విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, అలాగే బీకాం కోర్సు ద్వారా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫైనాన్స్ రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని వివరించారు.విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సరైన కోర్సులను ఎంచుకోవాలి. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందిస్తున్న కోర్సులు వారికి మంచి కెరీర్‌ను అందిస్తాయి” అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.దోస్త్ ద్వారా అడ్మిషన్లు పొందాలని, ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సింగారంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ.



**బయ్యారం/,మే 5.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం మండలంలోని సింగారం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంబేద్కర్ విగ్రహానికి జరిగిన నష్టాన్ని గ్రహించిన గార్ల బయ్యారం సీఐ రవీందర్,ఎస్సై ప్రశాంత్ బాబు ఆధ్వర్యంలో గ్రామస్తులతో మాట్లాడి ధ్వంసమైన విగ్రహ స్థానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష ఆదేశానుసారం నూతన విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించినట్లు తెలిపారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అలజడి సృష్టించడానికి ఎవరో కావాలని అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేశారని, వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించి అంబేద్కర్ కు జరిగిన అవమానానికి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు,పోలీస్ సిబ్బంది మోహన్,సుబ్రహ్మణ్యం,కోటేష్,సతీష్, విజయ్,మహేందర్ రెడ్డి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ఐచ్ఛికం కాదు.. బాధ్యత

## - ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు - విద్యుత్ సిబ్బందికి సేఫ్టీ పరికరాల పంపిణీ







**వర్ధన్నపేట/మే 5(జర్నలిస్ట్ వార్త):** విద్యుత్ విధుల్లో ప్రమాదాల నివారణకు సిబ్బంది ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలని, భద్రత అనేది ఐచ్ఛికం కాదు.అది మన బాధ్యత అని వరంగల్ ఆపరేషన్ ఎస్ఈ ఆనందం పేర్కొన్నారు. మంగళవారం వర్ధన్నపేటలోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎన్‌పీడీసీఎల్) రూరల్ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు-2026 ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఈ




మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పని చేసే ప్రతి ఒక్కరూ జీరో యాక్సిడెంట్ లక్ష్యంగా శ్రమించాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో లైన్లపై పని చేసేటప్పుడు షట్‌డౌన్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. అనంతరం బ్రేక్‌డౌన్ గ్యాంగ్ సిబ్బందికి రక్షణ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈలు రాంబాబు, దానయ్య, ఏడీఈలు నటరాజ్, రవి, తిరుపతి, ఏఈలు, సబ్ ఇంజనీర్లు. వర్ధన్నపేట, కాపులకనపర్తి, పర్వతగిరి సబ్ డివిజన్ల సిబ్బంది పాల్గొన్నారు. భద్రత మన సంస్కృతి. ప్రమాదం మన శత్రువు అనే స్ఫూర్తితో పనిచేయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దర్శించుకున్న కొత్తపేట సర్పంచ్ దంపతులు.



**బయ్యారం/,మే 5.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం మండలం కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా దంపతులిద్దరూ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆలయానికి చేరుకోని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.అర్చకులు వేదమంత్రోచ్చరణలతో ఆశీర్వచనం అందించారు,స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కొత్తపేట ప్రజలకు మరింత సేవలు అందించేందుకు మరింత శక్తి రావాలని దంపతులను అర్చకులు దీవించారు.